


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

సోమవారం 28-7-2025 పేజీలు : 8


## నూకపల్లి హౌసింగ్ కాలనీ సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**2000 ఇల్లు కూల్చివేసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం తెరమీద తీసుకువచ్చారు**

**4000 మంది లబ్ధిదారుల్లో అనర్హులు ఉంటే తొలగించవచ్చు**

**ముందుగా నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని గుర్తించండి**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల టౌన్,జూలై 27, (ప్రజాజ్యోతి):** జగిత్యాల అర్బన్ నూకపల్లి హౌసింగ్ కాలనీ సందర్శించి గతంలో కేటాయించిన వివిధ దశలలో నిర్మాణం ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మాకు చెప్పకుండా కూలుస్తున్నారు అని లబ్ధిదారులు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో కూల్చిన ఇండ్లను పరిశీలించిన జీవన్ రెడ్డి. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు నూకపల్లి లో 4000 ఇల్లు కేటాయించి, ప్రభుత్వ నిధులు వెచ్చించారు.


మిగతా 6లో...


## మళ్లీ వ్యవసాయ యాంత్రీకరణ



**2025-26 ఆర్థిక సంవత్సరానికి పథకం వర్తింపు**

- **కొత్త మార్గదర్శకాలను విడుదల చేసిన ప్రభుత్వం**
- **ఆగస్టు 5 నుంచి దరఖాస్తుల స్వీకరణ**
- **జిల్లాకు 2,246 యూనిట్లు, రూ.74.31 లక్షలు మంజూరు**

**సిరిసిల్ల:**
వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అనుసరించే దిశగా వచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఆరేళ్ల తరువాత మళ్లీ రైతుల్లో ఆశలు కల్పించింది. గతంలో అమల్లో ఉన్న వ్యవసాయ యాంత్రీకరణ ప?థకం 2016- 17 అప్పటి ప్రభుత్వం నిలిపివేసింది. మళ్లీ ఈ పథకాన్ని ప్రస్తుత వానాకాలం సీజన్ నుంచి యాసంగి వరకు పూర్తిచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలతో జీవో నంబర్ 234ను రెండురోజుల క్రితం జారీ చేసింది. 2025-26 సంవత్సరానికి ఈ పథకాన్ని వర్తింపచేసే విధంగా నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమలు చేసేందుకు అడుగులు వేసింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు 198యూనిట్లకు రూ.58.84 లక్షలు మంజూరుచేశారు. కానీ ఆర్థిక సంవత్సరం చివరి మాసం మార్చిలో పథకం వర్తింపచేయడానికి ప్రభుత్వం పూనుకోవడంతో రైతులకు యాంత్రీకరణ అందించలేకపోయారు. ఈసారి అలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్తగా చర్యలకు పూనుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రూపొందించిన రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని రైతులకు అందించడానికి 2025-26 సంవత్సరానికి ఈ పథకాన్ని వర్తింపచేసే విధంగా యాంత్రీకరణ కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాకు 2246 యూనిట్లు, రూ.74.31 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. యాంత్రీకరణ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, జనరల్ రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. దానికి అనుగుణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ అధికారులు యాంత్రీకరణ సన్నాహాలు మొదలుపెట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అందిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి రైతుల నుంచి ఆగస్టు 5 నుంచి 15 తేదీ వరకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. గతంలో దరఖాస్తులు చేసిన రైతులను సైతం పరిగణనలోకి తీసుకొని దరఖాస్తులకు సంబంధించి నివేదికను కలెక్టర్‌కు అందిస్తారు. కలెక్టర్ ఆగస్టు 16 నుంచి 20 తేదీ వరకు పరిశీలిస్తారు. దరఖాస్తు తిరస్కరిస్తే అందుకు కారణాలను రైతులకు తెలియజేస్తారు. ఆగస్టు 21 నుంచి 27వ తేదీ వరకు యాంత్రీకరణకు ఎంపిక చేసిన రైతుల నుంచి డీడీలు తీసుకుంటారు. ఆగస్టు 27నుంచి సెప్టెంబర్ 5 తేదీ వరకు లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇస్తారు.

### హుజురాబాద్ లో వరద నీరులో

## మునిగిన పంట పొలాలు

**- పంట నష్టానికి భాద్యులు ఎవరని రైతుల ఆవేదన**



**జమ్మికుంట, జూలై27( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ - వరంగల్ మధ్య నిర్మాణంలో ఉన్న మినహాయింపు రహదారి (బైపాస్ రోడ్) పనుల వల్ల పంట పొలాల్లోకి వరద నీరు చేరి, రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో పరిస్థితి అత్యంత దయానీయంగా మారింది. రహదారి నిర్మాణ సమయంలో వర్షపు నీరు వెళ్లే మళ్లింపులు, కాల్వలు నిర్లక్ష్యంగా మూసివేయడంతో, పొలాలు నీట మునిగిపోయాయి. వానలకు పంట నష్టపోయిన రైతులు, ఈ నిర్మాణ పనుల కారణంగా ఇంకోసారి నష్టపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే పొలాలు నీట మునిగి తమ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, వరద నీటి నిష్క్రమణకు తగిన ఏర్పాట్లు చేసి, పంటలను రక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన పింగళి రమేష్.

**జమ్మికుంట, జూలై 27 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామ మాజీ సర్పంచ్ యామ రవీందర్ తండ్రి యామ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ పరామర్శించారు. ఆదివారం శాయంపేటలోని వారి నివాసంలో యామ నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యుల ను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నర్సయ్య మృతికి గల కారణాలు తెలుసుకొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలుపుతూ రమేష్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో




నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ ఇంచార్జ్ జెకె, జోదు కుమారస్వామి, రాపర్తి అఖిల్ గౌడ్, రాకేష్, వినోద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కలకు సహకారం

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్**

**జమ్మికుంట, జూలై27( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కు భూమి పూజ చేసి ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 252 ఇందిరమ్మ ఇండ్లు రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలని ఎంపిక చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపించారని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కి ప్రభుత్వం సమాయత్తం అవుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, కలాల రాజిరెడ్డి, మర్రి వీరారెడ్డి, మర్రి రాంరెడ్డి, కనుమల్ల సంపత్,



కిరణ్ , పెండ్యాల తిరుపతి రెడ్డి, జిల్లెల జలేందర్ రెడ్డి, గురియాల వీరన్న, కల్లెం తిరుపతి రెడ్డి, ఒదేలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్ పట్టివేత

**ఎల్లారెడ్డిపేట, జులై: 27 జ్యోతి న్యూస్ః** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా కోరుట్ల పేట గ్రామం నుండి బొప్పాపూర్ గ్రామం వైపు మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ ను పట్టుకొని విచారించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని ,టిప్పర్ ను,డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ మాలోతు మోతిరామ్ తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలంలోని కోరుట్ల పేట గ్రామం నుండి బొప్పాపూర్ గ్రామంవైపు మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ లారీని ఆపి నట్లు డ్రైవర్ ను విచారించగా తన పేరు హరాలే వినోద్ ఎల్లారెడ్డి




పేటకు చెందిన వ్యక్తిని అని తెలిపాడని ఎస్ ఐ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం లోని రాజన్నపేట కు చెందిన టిప్పర్ యజమాని ఉడుగుల సురేందర్ ఆదేశాలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు టిప్పర్ డ్రైవర్ హెరాలే వినోద్ తెలిపాడని,టిప్పర్ డ్రైవర్ తెలిపిన వివరాలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను,టిప్పర్ డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ యజమాని ఉడుగుల సురేందర్ పై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ మాలోతు తుకారాం తెలిపారు.

# ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు గర్హనీయం

**చొప్పదండి, జూలై 27(ప్రజా జ్యోతి):** రాష్ట్ర అర్చక సమైక్య వ్యవస్థాపకుడు గంగు ఉపేంద్ర శర్మ పై అర్చక సంఘం నాయకుడు టి. వెంకటాద్రి చేసిన వ్యాఖ్యలు అనుచితమని అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణస్వామి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు రాష్ట్ర డిడిఎన్ ఉపాధ్యక్షుడు సింహాచలం ప్రభాకరాచార్యులు, కరీంనగర్ జిల్లా ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షుడు నాగరాజు, సంపత్ కుమారాచార్యులు తో కలిసి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్చకుల గౌరవ వేతనం 2500 నుండి 6000 రూపాయలకు పెంపు చేసిన ఘనత అర్చక సమాఖ్య పెద్దలకే దక్కుతుందని అన్నారు. అందుకు సంబంధించిన జీవోలో అర్చక సమాఖ్య పెద్దల అభ్యర్థన మేరకే అని ఉందన్నారు. కావాలంటే సదరు జీవో పరిశీలించాలన్నారు. బ్రాహ్మణ పరిషత్ భవన ప్రారంభోత్సవానికి మాజీ సీఎం వచ్చిన సందర్భంలో ఉపేంద్ర శర్మ విజ్ఞప్తివేరకే 10000 రూపాయల ప్రకటన చేశారని తెలిపారు. లేనిపోని మాటలు మాట్లాడి



అర్చకులను మభ్యపెట్టే సమాచారం ఇవ్వవద్దని వెంకటాద్రి కి సూచించారు. ఇటీవల చేసిన యాగానికి కరీంనగర్ జిల్లా నుండి ఏ మండలం నుండి ఎన్ని రూపాయలు పంపించారు వివరాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యుడు సింహాచలం మురళీధర స్వామి, చొప్పదండి మండల అధ్యక్షుడు బైరి కృష్ణమూర్తి స్వామి, అర్చకులు జనగామ సత్యనారాయణ, బైరి వెంకటస్వామి, తిరునహరి శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**చొప్పదండి, జూలై 27(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన ఎనగందుల లక్ష్మణ్ (65) శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లోనే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు వివరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల దగ్గరకు చేర్చాలి

**కార్యకర్తలకు పిలుపు**



**ఎల్లారెడ్డిపేట, జూలై 27 జ్యోతి న్యూస్ :** ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట వీర్నపల్లి మండలాలలో ప్రభుత్వ పథకాలను ప్రజల దగ్గరకు చేర్చాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ఆదివారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాలైన పథకాలను అమలు చేస్తూ ఉంటే కార్యకర్తలు వాటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మనదేనని అన్నారు మహిళా సంఘాలకు వడ్డీ మాఫీ కింద మహిళా సంఘాలకు డబ్బులను ప్రభుత్వం మహిళా సంఘాల అకౌంట్లకు వేయడం జరిగిందన్నారు అంతేకాకుండా సంఘ సభ్యురాలు మరణిస్తే 2 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులను కూడా అందిస్తున్నారని అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాలకు ఒక్కొక్క బస్సు చొప్పున అందించడానికి ప్రణాళికకు ఆమోదం జరిగిందన్నారు త్వరలోనే ఈ బస్సులను మండలానికి ఒక్కటి చొప్పున మహిళా సంఘాలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు రైతులకు రుణమాఫీ తో పాటు రైతు భరోసాని కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు ఎక్కడ ఎరువుల కొరత లేకుండా మహిళా సంఘాల ద్వారా యూరియా సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే కాలంలో సూపర్ మార్కెట్లు పెట్రోల్ బంకులు. రైస్ మిల్లులను మహిళా సంఘాలకు అప్పగించి వారిని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు విద్యా విధానంలో సమూలమైన మార్పులు చేస్తూ గురుకులాలను పెంచి విద్యార్థులను బాగా చదివించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు ఉపాధ్యాయులకు కూడా ఒకటో తేదీన జీతాలు ఇస్తూ ప్రమోషన్లలో జాప్యం లేకుండా వెంటవెంటనే ప్రమోషన్లను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు విదేశీ విద్యా పథకం. కింద విదేశాల్లో చదువుకోవడానికి ఒక్కొక్క విద్యార్థికి 20 లక్షల రూపాయల సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు పథకాలలో ఇప్పటికే ఐదు పథకాలను అమలు లోకి తెచ్చి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు సన్న బియ్యం పంపిణీ రేషన్ కార్డులు అందించడం ఒక బృహత్తర కార్యక్రమాన్ని అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ పథకాలను పేద ప్రజల దరికి చేర్చడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మున్సిపల్ కార్మికుని దహన సంస్కారాలకు చేయూత

**సుల్తానాబాద్, జులై 27( ప్రజా జ్యోతి):** మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న మామిడిపల్లి ప్రవీణ్ అనారోగ్య తో మరణించగా దహన సంస్కారాల నిమిత్తం తోటి మున్సిపల్ కార్మికులు కమిషనర్ అందించిన 10000 రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఆదివారం కార్మికుడి మృతదేహాన్ని సందర్శించిన సుల్తానాబాద్ కార్మికులు నివాళు లర్పించారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో పాటు తోటి కార్మికులు సంతాపం తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు ముత్యం వినోద్ తోటి మున్సిపల్ సిబ్బంది ఎన్. రాజకుమార్, శ్రావణ్ కుమార్, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లైసెన్స్డ్ సర్వే పరీక్ష

**- 112 మంది అభ్యర్థుల్లో 89 మంది హాజరు**




**రామగిరి, జూలై 27 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన లైసెన్స్డ్ సర్వే పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రెండు నెలల శిక్షణ అనంతరం 112 మంది అభ్యర్థుల్లో 89 మంది హాజరుకాగా, 23 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలలో ఉదయం థియరీ, సాయంత్రం ప్లాటింగ్ పరీక్షలు నిర్వహించాయి. పరీక్షల నిర్వహణ తీరును పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు స్వయంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ పరీక్షకు నోడల్ అధికారిగా అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసులు డిప్యూటీ నోడల్ అధికారిగా రామగిరి తహసిల్దార్ పి. సుమన్, వ్యవహరించారు. పెద్దపల్లి జిల్లా ట్రెజరీ అధికారి కొండా కరుణాకర్, ఇంచార్జి ఛీఫ్ సూపరింటెండెంట్ బాలనాగమణి పరిశీలకులుగా విధులు నిర్వర్తించారు.

## జెఎన్టీయూ మంథనిలో టిసిఎస్ శిక్షణ శిబిరం ప్రారంభం

**- ఐటీ రంగంలో ఉద్యోగాలకు మార్గం**




**రామగిరి, జులై 27 (ప్రజాజ్యోతి) :**
జెఎన్టీయూ మంథని ఇంజినీరింగ్ కళాశాలలో టిసిఎస్ సహకారంతో శిక్షణ కార్యక్రమం ఆదివారం నుండి ప్రారంభమైంది. ఐటీ దిగ్గజ సంస్థ టిసిఎస్‌తో కళాశాల కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, 20 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు అధికారులు తెలిపారు. న్యూఢిల్లీ నుండి ప్రత్యేకంగా వచ్చిన టిసిఎస్ అధిపతి ఇందిరా బసు శనివారం కళాశాలను సందర్శించి శిక్షణ తరగతులు ప్రారంభించారు. విద్యార్థులకు మౌఖికంగా శిక్షణ ఇచ్చి, శిక్షణా విధానం, వసతులను ఆమె స్వయంగా పరిశీలించారు. కళాశాల విద్యార్థుల్లో ప్రతిభ చూపిన వంద మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి వారం ఐదు రోజులు ఆన్లైన్ తరగతులు, ప్రతి శనివారం ప్రత్యక్ష మౌఖిక శిక్షణ ఉంటాయనీ, విద్యార్థుల సందేహాల నివారణకు ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తూ, 18 వారాల లెర్నింగ్ అనంతరం రెండు వారాలు పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఇందిరా బసు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆమె, హాస్టళ్ళను పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణ సులభంగా అర్థమయ్యేలా తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం.ఉదయ్ కుమార్, టిసిఎస్ ప్రోగ్రాం మేనేజర్ సుబోత్ చంద్ర, సబ్జెక్టు నిపుణులు సిమాంటిసేన్, ఆపరేషన్ లీడర్ వంశీ, ప్రాజెక్ట్ మేనేజర్ రఘువీర్, బోధకులు రవితేజ, త్రినాధ్, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్.తిరుపతి, పరిపాలనాధికారి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య హై స్కూల్స్ లో వైద్య శిబిరం

**-విద్యార్థులకు కంటి పరీక్షలు**



**జమ్మికుంట,జూలై27( ప్రజాజ్యోతి ):**
హుజూరాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్స్ లో ఆదివారం విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని, శ్రీ చైతన్య హై స్కూల్ హుజురాబాద్ బ్రాంచి ఎజియం మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్ డీన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణుడైన గాధం రవివర్మ ఏం.డి. పెడియాట్రిక్స్ పిల్లలను పరీక్షించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల ఆధారంగా పిల్లలకు ఉచిత మందులు అందించారు. కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆహారం తీసుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా డాక్టర్ ని సంప్రదించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. శ్రీ చైతన్య హై స్కూల్ హుజురాబాద్ సిబ్బంది మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుంది అని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అలాంటప్పుడే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలియజేశారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని విద్యాసంస్థల్లో నిర్వహించి చిన్నపిల్లలకి తెలియకుండా వచ్చేటువంటి కంటి చూపు సమస్యలు, పోషకాహార లోపం మరియు ఇతర వైద్య సమస్యలు గుర్తించి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ముందుకు వెళ్తున్నాము అని వివరించారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ ని, హాస్పిటల్ యాజమాన్యాన్ని స్కూల్ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ హుజురాబాద్ నిర్వాహకులు ఎల్క దేవేందర్ రెడ్డి, ఎడవెల్లి విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, మహాలక్ష్మి ఐ కేర్ నేత్ర వైద్యులు నల్ల కేసరి నందన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను సన్మానించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, జూలై27 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ లో డిసిసి అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ను, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ను ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క మెమొంటో, స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, లాల్, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీయులు ఐక్యతతో ముందుకు సాగాలి

**పద్మశాలి సేవా సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు రాజమల్లు**



**గోదావరిఖని , జులై 27(ప్రజా జ్యోతి) :**
పద్మశాలీయులు కలిసికట్టుగా ఐక్యతతో ముందుకు సాగాలని పద్మశాలి సేవాసంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బండారి రాజమల్లు విజ్ఞప్తి చేశారు.ఆదివారం జిల్లా కేంద్రం లో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం హడక్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రానున్న రోజుల్లో జిల్లా పద్మశాలి సేవాసంఘం ఎన్నికలు ఐకమత్యంతో ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కృషిచేయాలని కోరారు.ఈ సందర్భంగా పదవ తరగతి 2024-25 సంవత్సరంలో 550 మార్కులకు పై సాధించిన పద్మశాలి విద్యార్థులకు ప్రోత్సాహక ప్రతిభ పురస్కార్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు.మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవాసంఘం పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్,సేవాసంఘం కోశాధికారి అన్నాల్ దాస్ శ్రీనివాస్,యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాటేటి సతీష్,బొద్దుల వేణు పాల్గొన్నారు.

# భవిష్యత్‌కు బలం బి.ఫార్మసీ విద్యలో బాధ్యతాయుత మార్గదర్శనం

ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్
సీనియర్ విద్యావేత్త, మానవ విలువల బోధకుడు, యువత మార్గదర్శకుడు



**జగిత్యాల, జులై27, ప్రజా జ్యోతి:** ఈ కాలంలో విద్య అనేది కేవలం ఉద్యోగాన్ని సాధించేందుకు మాత్రమే కాదు, ఒక మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించేందుకు కూడా అవసరం. ఫార్మసీ విద్యలో ఈ రెండూ సమపాళ్లలో చేరి విద్యార్థులను శాస్త్రీయంగా, సామాజికంగా, నైతికంగా ఉన్నత స్థాయికి చేర్చే శక్తి ఉంది. బి.ఫార్మసీ అనేది నేటి ఆరోగ్య సంరక్షణ రంగంలో అత్యవసరంగా అభివృద్ధి చెందుతున్న విద్యాశాఖ. మన సమాజంలో మెరుగైన ఆరోగ్యాన్ని అందించాలంటే ఔషధాల నాణ్యత, ప్రభావం, భద్రత వంటి అంశాలు కీలకంగా మారాయి. ఇవన్నీ సమగ్రంగా తెలుసుకునే విద్యార్థిని తీర్చిదిద్దే పునాది బి.ఫార్మసీ. ఫార్మసీ విద్యలో ఉండే పాఠ్యాంశాలు అనేక విశాలాంశాలను కలిగి ఉంటాయి. మొదటగా, విద్యార్థులు మానవ శరీర నిర్మాణం, శరీర వ్యవస్థల పని తీరు గురించి నేర్చుకునే "మానవ శరీర నిర్మాణం మరియు శరీర క్రియావిధానము" అనే పాఠ్యాంశం ద్వారా ఔషధాల ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి మౌలికతను పొందుతారు. తర్వాతి దశలో "ఔషధ రసాయన శాస్త్రము" ద్వారా రకరకాల రసాయన సమ్మేళనాలు, వాటి నిర్మాణ లక్షణాలు, ఔషధ ప్రభావ శాస్త్రము, ఔషధ శోషణ విధానాలు తదితర విషయాలు శాస్త్రీయంగా నేర్చుకుంటారు. సజీవ మూలికల ఆధారంగా ఔషధాల తయారీపై దృష్టి పెట్టే "సామూహిక ఔషధ శాస్త్రము" విద్యార్థుల్లో సాంప్రదాయ ఔషధ శాస్త్రానికి ఆధునిక విజ్ఞానాన్ని కలుపుతుంది. అలాగే "ఔషధ తయారీ శాస్త్రము" ద్వారా ఔషధాల రూపకల్పన, డోసేజ్ రూపాలు (గుళికలు, సిరప్‌లు, మలములు మొదలైనవి), నిల్వ విధానాలు, శరీరంలో శోషణ సామర్థ్యం వంటి అంశాలను నేర్పిస్తారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం విద్యార్థి శాస్త్రీయంగా, నైపుణ్యంగా ఎదుగుతూ ఉంటారు. జీవ గణాంక శాస్త్రము, గణన యంత్ర శాస్త్రము, పర్యావరణ అధ్యయనము, ఔషధ ఇంజినీరింగ్, పరిశ్రమల ఔషధ విద్య మొదలైన అనుశాసన శాస్త్రాలలో విద్యార్థుల సమగ్ర విజ్ఞానం పెంపొందించబడుతుంది. విద్యార్థుల విజయానికి మూడు ప్రధాన శక్తులు అవసరం %-% ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు. ఈ మూడింటి మధ్య సమన్వయం ఎంత బలంగా ఉంటే, విద్యా ఫలితాలు అంతగా అభివృద్ధి చెందుతాయి. ఉపాధ్యాయుల పాత్ర:బి.ఫార్మసీ తరగతులను బోధించే ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాన్ని బోధించే వారు మాత్రమే కాదు. వారు పరిశ్రమ అనుభవాన్ని కలిగి ఉండాలి, పరిశోధనలలో పాల్గొనగలగాలి, విద్యార్థులకు ప్రయోగ పాఠాలు, ప్రాజెక్ట్‌లు, పరిశోధనా కార్యకలాపాలలో మార్గనిర్దేశకులుగా ఉండాలి. ఔషధ తయారీ నైపుణ్యాలు, ఆరోగ్య నియంత్రణ నిబంధనలు, పరిశ్రమ పరిస్థితుల అవగాహన, నైతిక విలువల బోధన వంటి విభాగాలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. వారు విద్యార్థులలో క్రమశిక్షణ, శ్రద్ధ, సేవా తత్త్వం, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించాలి. విద్యార్థుల పాత్ర:విద్యార్థి అనేది విజ్ఞానాన్ని గ్రహించగల నేల వంటిది. ఆ నేల ఎంత నాన్దీద్యం కలిగినదైతే, అది ఫలాలను అంతగా ఇస్తుంది. విద్యార్థులు తమ లక్ష్యాన్ని అర్థం చేసుకుని, ప్రయోగ పాఠాలను ఇష్టపడి చేయాలి. తరగతులలో నిబద్ధతతో పాల్గొనాలి. పరిశ్రమ మార్పులను తెలుసుకునే కుతూహలాన్ని పెంపొందించాలి. ఉపాధ్యాయులతో చర్చలు జరిపి సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పాఠ్య విజ్ఞానంతోపాటు నైతికత, సమాజపు బాధ్యత అనే విలువలను అలవర్చుకోవాలి. తల్లిదండ్రుల పాత్ర:తల్లిదండ్రులు కేవలం ఫీజు చెల్లించే బాధ్యతగలవారుగా కాకుండా, విద్యాభ్యాసంలో భాగస్వాములుగా ఉండాలి. బి.ఫార్మసీ శాస్త్రీయ విద్య కనుక, పిల్లల విద్యాభివృద్ధిని సమయానుసారంగా తెలుసుకోవడం, తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, ప్రాజెక్టులపై ప్రోత్సాహం ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యత. పిల్లల నైతిక స్థితి, సమయ పాలన, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహిస్తూ, వారి మానసిక స్థితిని దృఢంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలి. ఈ మూడింటి సమన్వయంతోనే విద్యార్థి నిజమైన విజేతగా ఎదుగుతాడు. పరిశ్రమలో చేరినప్పుడు కేవలం నైపుణ్యవంతుడిగా కాకుండా, మంచి వ్యక్తిత్వం కలిగినవాడిగా ఉండాలి. ఔషధాన్ని తయారు చేయగలవాడంటే, అది జీవాన్ని ప్రభావితం చేసే శక్తి. ఆ శక్తిని సమాజ హితార్థంగా వినియోగించగల స్థితికి తీసుకువచ్చేది ఈ ఫార్మసీ విద్య. బి.ఫార్మసీ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలు, నిబంధనలు, మార్కెట్ పరిస్థితులు, నూతన ఔషధ తయారీ విధానాలను నేర్పిస్తాయి. సుశిక్షిత ఉపాధ్యాయులు, పరిశోధనోన్ముఖ దృక్పథం, ఆచరణాత్మక విద్యా విధానాలు, పరిశ్రమల సందర్శనలు, శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు విశాల అవగాహనను కలిగిస్తాయి. ఈ విద్యలో శిక్షణ పొందిన విద్యార్థి ఉద్యోగానికి మాత్రమే పరిమితుడవకుండా, ఔషధ దుకాణం నిర్వహించగలగడం, ఔషధ లైసెన్సు పొందడం, సమాజంలో సేవారూపంగా ఫార్మసీ నిర్వహించడం వంటి స్వయం ఉపాధి అవకాశాలను పొందగలడు. ఇది స్వావలంబన భారత దిశగా సాగించే పటిష్ఠ పాఠం. బి.ఫార్మసీ అనేది విద్యకు శాస్త్రీయ దృక్పథాన్ని, ఉద్యోగానికి నైపుణ్యాన్ని, జీవితానికి నైతికతను, సమాజానికి సేవా తత్త్వాన్ని అందించే సమగ్ర విద్య. ఇది పరిశ్రమకు అవసరమైన నైపుణ్యవంతుల్ని, సమాజానికి నిబద్ధత కలిగిన వ్యక్తుల్ని తయారుచేస్తుంది. ఇటువంటి విద్యను అభ్యసించడం ద్వారా యువత దేశ అభివృద్ధికి, ప్రజల ఆరోగ్య సంరక్షణకు, స్వయం ఉపాధికి మద్దతుగా నిలుస్తారు. **బి.ఫార్మసీ విద్యవిజ్ఞానానికిద్వారం, సేవకు సత్యం, జీవితానికి మార్గదర్శనం!**

# స్నేహితునికి అండగా పూర్వ విద్యార్థులు

## మిత్రుని కూతురు పేరు మీద డబ్బులు డిపాజిట్



**జమ్మికుంట, జూలై27 ( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1996-97 లో పదవ తరగతి బ్యాచ్ కి ముత్యాల అశోక్ భార్య అనిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెంది తీవ్ర ఇబ్బందులు పడుతుండగా స్నేహితులందరూ మేమున్నామంటూ ఆర్థికంగా అండగా నిలిచారు. ముత్యాల అశోక్ తన భార్య వైద్యం కోసం పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేశాడు. విషయం తెలుసుకున్న మిత్రులు వారి కూతురు ముత్యం మాన్య పేరు మీద రూ. 20,116 సుకన్యా సమృద్ధి యోజన పథకం కింద డబ్బులు డిపాజిట్ చేశారు.. ఈ పత్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నాగుర్లపల్లి గ్రామంలో నివసిస్తున్న మిత్రుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాంబాబు, తిరుపతి, శ్రీనివాసరావు ,సదానందం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు భరించలేక మున్సిపల్ కార్మికుడు మామిడిపల్లి ప్రవీణ్ ఆత్మహత్య.



**పెద్దపల్లి, జులై 27(ప్రజా జ్యోతి)** పెద్దపల్లి మున్సిపల్ రంగంపల్లి పదో వార్డుకు చెందిన మామిడిపల్లి ప్రవీణ్ గత కొంతకాలంగా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మామిడిపల్లి ప్రవీణ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఆందోళన చెందుతూ ఉండేవాడు. వచ్చే జీతంతో ఇల్లు గడవక ఆర్థిక భారం మీద పడి, తీసుకున్న అప్పులు తీర్చలేక భయాందోళనకు గురై మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా, వెంటనే బంధువులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా శనివారం మామిడిపల్లి ప్రవీణ్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మామిడిపల్లి ప్రవీణ్ కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

## - వీక్షణం ఎడిటర్ వేణు గోపాల్



**హుజురాబాద్, జులై 27, ప్రజా జ్యోతి :** ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని వీక్షణం ఎడిటర్ ఇన్ వేణు గోపాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వీఎల్ఆర్ కన్వెన్షన్ హాల్ లో హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, రచయిత ఆవునూరి సమ్మయ్య రచించిన జ్ఞాపకాల ఊరేగింపు అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను హత్య చేస్తున్నారని ఆయన అన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేసే వరకు ప్రజా ఉద్యమాలు చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఇప్పటికే సుమారు 600 మందికి పైగా మావోయిస్టులను, ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం లో ని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ శాలు హత్య చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రజా పోరాటాల్లో అసువులు బాసిన అమరులను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడే వారికి ప్రజలు అండగా నిలవాలని అన్నారు. ప్రజా ఉద్యమాల్లో అసువులు బాసిన వారి చరిత్రను ప్రతి ఒక్కరూ రాయాలని, కవులు కవిత్వాలు రూపొందించాలని, కళాకారులు పాటలు పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి సమ్మయ్య, ముక్కెర రాజు, విప్లవదళ్ శుక్ల, వేల్పుల రత్నం,పల్క ల ఈశ్వర్ రెడ్డి, ఉద్యమకారులు, అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహకారం



**జమ్మికుంట, జూలై27( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణం లో నివాసముంటున్న మేదరి మొగిలి రోజువారి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.దింతో కుటుంబం పోషణ కష్టం గా మారింది.. విషయం తెలుసుకున్న జమ్మికుంట కి చెందిన శ్రీరామ ఫుడ్ వర్క్, జై హనుమాన్ ఫుట్ వర్క్, రాందాస్ మెకానిక్, సత్యం వైండింగ్ వర్క్ తిరుపతి లాండ్రీ షాప్ అందరు కలిసి నిరుపేదలైన కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించి 50 కిలోల బియ్యాన్ని 5 లీటర్ల ఆయిల్ అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఇల్లు కూడా లేకుండా రోడ్డు పక్కన జీవిస్తున్న నిరుపేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని పలువురు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

## చిరుధాన్యాల తోనే సంపూర్ణ ఆరోగ్యం

### కేబీఆర్ మిల్లెట్ మాల్ ను ప్రారంభించిన ట్రస్మా అధ్యక్షుడు డాక్టర్ సంపత్ రావు

**జమ్మికుంట, జూలై 27 (ప్రజాజ్యోతి ) :**చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రస్తుతం ఉన్న మానవ జీవన శైలిలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయని పురాతన కాలంలో మన పూర్వీకులు చిరుధాన్యాలు తిని ఆరోగ్యంగా ఉన్నారని



ఇప్పుడు అవే చిరుధాన్యాలు ప్రస్తుతం ప్రతి ఒక్కరు వాడి పరిస్థితి వచ్చిందని ట్రస్మా అధ్యక్షుడు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో కేబీఆర్ మిల్లెట్స్ స్టాల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ఆహార పదార్థాన్ని తీసుకున్న వాటిలో పోషక విలువలు ఉండడం లేదని మెరుగైన ఆరోగ్యం కోసం చిరు ధాన్యాల ను ఎక్కువగా తీసుకోవాలని వారు సూచించారు. చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుంది అని ముఖ్యంగా షుగర్ బిపి థైరాయిడ్ లాంటి జబ్బులు కంట్రోల్లో ఉంటాయని ప్రతి ఒక్కరు మిల్లెట్స్ ను అలవాటు చేసుకుంటే ఆస్పత్రికి వెళ్లే అవకాశం తక్కువగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రజలకు అతి తక్కువ ధరలతో నాణ్యమైన చిరుధాన్యాలను అందించడం కోసం భీంరెడ్డి రామకృష్ణారెడ్డి కేబీఆర్ చిరుధాన్యాల మాల్ ను ప్రారంభించడం శుభసూచకమని వారి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతూ పదిమందికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని వారు కోరారు. అనంతరం షాపు యజమాని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలో 50 రకాల చిరుధాన్యాలతో షాపును ప్రారంభించడం జరిగిందని మా వద్ద నాణ్యమైన మిల్లెట్స్ అందుబాటులో ఉంటాయని వీటిలో ఎలాంటి రసాయనాలు ఉండవని నాణ్యమైన చిరుధాన్యాలను కష్టమర్లకు అందించడమే లక్ష్యంగా ఈ మాల్ ను ప్రారంభించడం జరిగిందని అందరికీ అందుబాటు ధరలో ఇక్కడ చిరుధాన్యాలను విక్రయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, శీలం రాజు, నాగపురి విజయ్ టి పి టి ఎల్ ఎ అధ్యక్షులు రహమాన్, భీమ్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాలల్లో పారిశుధ్యం కరువాయే..

### విష జ్వరాలు ప్రబలుతున్నాయి..

### సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు దృష్టి సారించాలి..

**ముత్తారం జూలై ,27 (ప్రజా జ్యోతి):**మండలంలోని గ్రామాలలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో మురికి కాలువలు నిండిపోయి దోమలు ఈగలు విపరీతంగా తయారై ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిందని ప్రజలు అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని అంటున్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో 18 నెలల నుండి గ్రామ సమస్యలు ఎక్కడికి అక్కడ కుంటుపడ్డాయి వీధి దీపాలు వెలుగకపోవడం ఊరిలోని మురికి నాళాలు మురికి నీటితో నిండి పోయి దోమలు తయారై విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలను పట్టించుకునే అధికారులు కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు సీతంపేట ఊరిలో నుండి వెళ్లిన కెనాల్ లో మట్టి పూడిక తీయకపోవడం వలన చెత్త చెదారం నిండుకపోయి మురికి నీరు నిల్వ ఉందని వాటి వలన విపరీతమైన దుర్వాసన దోమలు కుట్టి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని గ్రామా ప్రజలు అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని గ్రామాలల్లో సీజనల్ వ్యాధులు పగులుతున్న క్రమంలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయక విష జ్వరాలు ప్రబలుతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం పై జిల్లా కలెక్టర్ స్పందించలని ప్రజలు తెలుపుతున్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ 5 రూపాయల భోజనం ఏమైంది...!

**మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల బడ్జెట్ గా చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా....!**

**33 శాతం ఉన్న రిజర్వేషన్ ను 23 శాతం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా...!**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**





**కోరుట్ల జులై 27 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోరుట్ల మెట్ పల్లి పట్టణాలలో ప్రస్తుత కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు నిరుపేదల సంక్షేమార్థం ఐదు రూపాయలకే భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఆనాడు వారు మాట్లాడుతూ పెట్టి ఐదు రూపాయల భోజనం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు కానీ ఎన్నికల్లో గెలుపొందాక ఐదు రూపాయల భోజనాన్ని విస్మరించారు. దీనికి ఎమ్మెల్యే సంజయ్ ఏమి సమాధానం చెబుతారని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచి సుమారు 20 నెలల గడుస్తుంది మీకు పేదలు కనిపించడం లేదా ఎందుకు ఐదు రూపాయల భోజనాన్ని కొనసాగించడం లేదని ప్రశ్నించారు.కేవలం ఎన్నికల ట్రెండ్ కోసమే ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేశారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజ సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ చేస్తున్నానని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రస్తుతం ఎందుకు కొనసాగించడం లేదో సమాధానం చెప్పాలన్నారు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ను టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 23 శాతం రిజర్వేషన్ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని అవాక్కులు చవాక్కులు మాట్లాడడం సరికాదన్నారు.మీకు ప్రతిపక్ష హోదా ఇచ్చింది ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప ప్రజా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పై ప్రెస్ మీట్ పెట్టి లేనిపోని కల్లబొల్లి మాటలతో ప్రజలను పక్కదారి పట్టించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రజా అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు. పాడి కౌశిక్ రెడ్డి నీవు గత అసెంబ్లీ ఎన్నికల్లో నీ భార్య పిల్లలతో ప్రచారంలో నన్ను గెలిపించకపోతే నాకు మరణమే శరణ్యం అన్న నీవు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 100 కోట్ల బినామీ పని చేసిన విషయం వాస్తవం కాదా చెప్పాలన్నారు.ఖాదీ బోర్డు భూములను తమ పార్టీ నేతలకు మార్కెట్ వ్యాల్యూ కంటే తక్కువ రేటుకు కట్టబెట్టిన మాట వాస్తవం కాదా చెప్పాలన్నారు మెట్పల్లి ఖాదీ బోర్డు భూమీ లో ఉన్న పెట్రోల్ బంక్ లీజు విషయంలో కానీ అక్కడ ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్ ల విషయంలో కానీ మీ కమిషన్ల వాటా ఎంతనో ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా ప్రజాభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 8 వేల కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా చేశారని అట్టి అప్పులకు ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిత్తి రూపకంగా చెల్లిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా నెరవేరుస్తుందని మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని నిరుపేదలకు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంత రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ పాషా, వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏ ఆర్ అక్బర్, నజ్జు, చిట్యాల లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసిద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కు బీజేపీ కార్యకర్తలు సిద్ధం కండి

### బిజీపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణ రెడ్డి

**ఇల్లందకుంట,జూలై27 (ప్రజాజ్యోతి ):**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని , ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లిలో ప్రధాని మన్ కి బాత్ కార్యక్రమాన్ని బూత్ కార్యకర్తలతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి వీక్షించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన 6 గ్యారంటీలు, 420 హామీలను విస్మరించిందన్నారు. అనతి కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి దేనన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దిమ్మ తిరిగే ఫలితాలు వస్తాయని, చెంపపెట్టు లాంటి తీర్పు రాబోతుందని ఆయన జోస్యం చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల తో కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోతుందన్నారు. ఇక బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని , ఆ పార్టీకి ఓటు వేయడం దండగానే అభిప్రాయం ప్రజల్లో ఉందని తెలిపారు. ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , జరగబోయే స్థానిక



సంస్థల ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, ఆకుల రాజేందర్, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, గుత్తికొండ రాంబాబు, ఇంగ్లే భారతి, తడిగోప్పుల రమేష్, నల్ల లింగారెడ్డి,రావుల విజయ్, మట్ట పవన్, తాళ్ల పాపిరెడ్డి,ఇంగ్లే రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య, శీలం సాయి ప్రసాద్ రెడ్డి,కౌడగాని వనజ, సానవేన శ్రీను, సారయ్య, ఆసాలా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూకపల్లి హౌసింగ్ కాలనీ సందర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**2000 ఇల్లు కూల్చివేసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం తెరమీద తీసుకువచ్చారు**

**4000 మంది లబ్ధిదారుల్లో అనర్హులు ఉంటే తొలగించవచ్చు**

**ముందుగా నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని గుర్తించండి**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్,జూలై 27, (ప్రజాజ్యోతి):** జగిత్యాల అర్బన్ నూకపల్లి హౌసింగ్ కాలనీ సందర్శించి గతంలో కేటాయించిన వివిధ దశలలో నిర్మాణం ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మాకు చెప్పకుండా కూలుస్తున్నారు అని లబ్ధిదారులు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో కూల్చిన ఇండ్లను పరిశీలించిన జీవన్ రెడ్డి. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు నూకపల్లి లో 4000 ఇల్లు కేటాయించి, ప్రభుత్వ నిధులు వెచ్చించారు.గత పాలకులు నిలిచిన ఇళ్లకు నిధులు కేటాయిస్తే ఇల్లు పూర్తి అయ్యేవి .బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు యధావిధిగా నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్కు ఎక్కడ పేరు వస్తదో అని డబుల్ బెడ్రూమ్ నిర్మాణం చేపట్టారు. 2000 ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పై కి తీసుకువచ్చారు.డబుల్ బెడ్రూ ఇల్లు తక్కువ స్థలంలో ఎక్కువ మంది లబ్ధిదారులు స్థలం అందుబాటులో ఉన్నచోట డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం అవసరం లేదు.4000 మంది లబ్ధి దారుల్లో అనర్హులు ఉంటే తొలగించవచ్చు. సొంత ఇంటి యజమానులను చేసేందుకు రూపొందించిన పథకం నూకపెల్లి ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్.2018లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పేరిట తొలగించిన 2000 ఇళ్ల లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలి.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 2000 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆన్లైన్ లో లబ్ధిదారులుగా ఇల్లు ఉన్నట్టుగా చూపెడుతుండడం తో వారు నిరాశకు లోనవుతున్నారు.వివిధ సందేశాల్లో నిర్మాణంలో ఉన్న ఈ 1611 ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదు.2023 ఎన్నికలకు ముందు లబ్ధిదారులను గుర్తించి, ఇళ్లు మంజూరు చేశారు. మౌలిక వసతులు కల్పించకుండానే కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇల్లు మంజూరు చేశారు.పదేళ్ల అధికారంలో ఉండి, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడం తో లబ్ధిదారులు త్రిశంకు స్వర్గం లో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పన పై నిధులు కేటాయించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగా జిల్లా అధికారులు 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ప్రభుత్వానికి అందజేశారు.నిరుపేదల సంక్షేమానికి పాటు పడాలనే లక్ష్యం తో ప్రభుత్వం పని చేస్తుంది.దాదాపు 100 ఇళ్లను లబ్ధిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇళ్లు తొలగించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించాము.ఎఫ్ బ్లాక్ ఒకే దగ్గర 10 ఎకరాలు స్థలం ఉంది.ఏవిధమైన కూల్చివేతలు లేకుండా 20 ఎకరాల స్థలం లభిస్తుంది. ముందుగా నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలాన్ని గుర్తించండి.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లేఅవుట్ గుర్తించారు.లే అవుట్ లేకుండా డబుల్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారు.నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు నిధుల మంజూరుకు ప్రభుత్వ పరిశీలనలో ఉండగా ఇళ్లు కూల్చివేయడం ఏమిటి.తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడితే లబ్ధిదారుడికి ప్రత్యామ్నాయంగా కేటాయింపు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం 48 వార్డులకు అదనంగా రెండు వార్డులు ఏర్పాటు చేయాలని సూచిస్తే, 48 వార్డులను 50 వార్డు కు చేశారు మున్సిపల్ అధికారుల పని తీరు అర్థం కావడం లేదు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తుంది. లబ్ధిదారులను తరలించలేకపోతున్నారు.అరకొర వసతులు ఉన్నా 25 శాతం మంది తరలి వెళ్లారు.మౌలిక వసతుల కల్పన తప్పనిసరిగా కల్పించాలి.నిర్మాణం పూర్తి చేయబడి, ఉపయోగించునేందుకు సిద్ధం ఉన్న డబుల్ బెడ్రూమ్ బ్లాక్ లో తాత్కాలికంగా స్కూల్, హాస్పిటల్ ఏర్పాటు చేయవచ్చు.టెండర్ అగ్రిమెంట్ లేకుండా వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టడం.మున్సిపల్ కమిషనర్ ఎం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్ళాను.ఇళ్ల కూల్చివేతల్లో కూడా గత పాలకుల పాలన కనపడుతుంది.తక్షణమే జిల్లా కలెక్టర్ శాశ్వత నిర్మాణాల కోసం స్థలాన్ని గుర్తించండి.2000 ఇల్లు తొలగించి, డబుల్ బెడ్రూమ్ నిర్మించిన జాబితా లో అర్హత ప్రాధాన్యతగా మంజూరు చేయాలి.ఇళ్ల నిర్మాణాల కూల్చివేత బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి.రాష్ట్రంలో ప్రాజెక్టు ల నిర్మాణం కోసం మినహా ఎక్కడా కూడా 150 ఎకరాలు సేకరించింది లేదు.కేవలం జగిత్యాల లో మాత్రమే ఇళ్ల నిర్మాణం కోసం సేకరించినం.డబల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి 2000 ఇళ్ల నిర్మాణాల తొలగింపు లబ్దిదారులకు తక్షణమే ఎవరికి కేటాయించని డబల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు లో ప్రాధాన్యతా ఇవ్వాలి.మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయింపు కోసం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

# కాటికి కాలు చాచిన వయసు కన్న కొడుకులే కాదంటున్నారు

**నన్ను కాపాడండి సార్లు అంటూ చేతులెత్తి వేడుకుంటున్న ఓ సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మూల రాజయ్య**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 27:** కాటికి కాలు చాచిన వయసులో ఆలనా పాలన చూసుకుంటారని గంపెడు ఆశతో కానీ పెంచి పెద్ద చేసి పెండ్లిలు చేసి సంపాదన ఆస్తిపాస్తులను పంచిస్తే ఆ ఉన్న ఆస్తులు కావా లి కానీ నా బాగోగులు చూడ కా పోగా ఉన్న ఆస్తి కోసం నన్ను కొట్టి తిట్టి మానసికంగా హింసస్తున్నారని నన్ను కాపాడాలని మూల రాజయ్య అనే వృద్ధుడు ఆదివారం రోజున విలేకరుల ముందు బోరున విలపించసాగాడు వివరాల్లోకి వెళితే కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన మూల రాజయ్య గోదావరిఖనిలో సుమారు 36 సంవత్సరాలు సింగరేణి ఉద్యోగం చేసి తొమ్మిది సంవత్సరాల క్రితం పదవి విరమణ పొందాడు పదివేల చిల్లర పింఛన్ వస్తుంది ఉన్నట్టుండి వృద్ధుడి భార్య ఐలమ్మ మృతి చెందింది అప్పటినుండి కష్టాలు మొదలయ్యాయి ఈయన కుమారులు ముగ్గురు కుమారు లలో పెద్ద కుమారుడు మృతి చెందా డు ముగ్గురు కోడండ్లు మనుమరు మనుమరాలు ఉన్నప్పటికీ నా బాగోగులు చూసుకోవడం లేద నీ వా పోతున్నాడునాకు వస్తున్నటువంటి పెన్షన్ డబ్బులు తీసుకొని నన్ను బాగుగా చూసుకోవాలని చెప్పినప్పటికీ నా బాగోగులు ఎవరు చూడడం లేదని నా ఇంట్లో ఉండి నన్ను ఉండకుండా కొడుతూ బూతు పదాలతో దూషిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నా ర నీ వారి బాధలకు ఏగలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారునేను పం చిఇచ్చిన భూమిని తిరిగి నాపై పట్టచేయాలని బంగారం తిరిగి ఇవ్వాలని నా బాగోగులు చూడని వారికి నా ఆస్తి ఎందుకని జిల్లా అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోయాడు జిల్లా అధికారులు స్పందించి నేను కట్టుకున్న ఇంట్లో ఉన్న వారిని కా లిచేయించాలని పంచిన భూమిని తిరిగి నాపై పట్టా చేయాలని లేదా నా పింఛన్ డబ్బులు తీసుకొని నా బాగోగులు చూసు కునే విధంగా చూడాలని ఆయన జిల్లా అధికారులను పత్రికా ముఖంగా వేడుకుంటున్నాడు.

## పదవి విరమణ కార్యక్రమానికి హాజరైనా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్






**జగిత్యాల జులై 27 (ప్రజా జ్యోతి )**
జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామ ప్రధాన ఉపాధ్యాయురాలు కర్ణబత్తుల శశికళ వేణుగోపాల్ పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్






## కేజీ వీల్స్‌తో ఉన్న ట్రాక్టర్‌లను సీజ్ చేసిన ఎస్సై వెంకటేష్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 27:**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన స్వప్న మీర్జంపేట్ గ్రామానికి చెందిన కటకం లక్ష్మణ్ రావు ట్రాక్టర్ల కు కేజీ వీల్స్ వేసి నడపడంతో ఎస్సై వెంకటేష్ తమ సిబ్బందితో ఆదివారం రోజున ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి తహసిల్దార్ కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు రోడ్డుపై కేసు నడిపించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి

**గర్జనపల్లి గ్రామంలో విషాదం**

**ఎల్లారెడ్డిపేట్, జూలై 27 (ప్రజాజ్యోతి)**



వీర్నపల్లి మండలంలోని జోగు మనోహర్ (43) అనుమానస్పదంగా మృతిచెందాడు. ఆదివారం ఉదయం పొలం పనులకు వెళ్లిన స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు మరియు పోలీస్ లకు సమాచారాన్ని అందించారు. ఎస్సై లక్ష్మణ్ సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. మృత దేహం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మండల కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**కొడిమ్యాల,జూలై 27,(ప్రజాజ్యోతి):** కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా మొగిలిపాలెం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా పెద్దిరవికుమార్,కోశాధికారిగాగుంటుక మధు ఎన్నికయ్యారు.కార్యవర్గాన్ని జిల్లా పాలకవర్గం గాలిపెల్లి నర్సయ్య,పాల్తేపు శంకర్,వడ్లకొండ రవీందర్ అభినందించారు.

## శ్రీ మల్లికార్జున ఆలయంలో అఖండ దీపారాధన


**- శ్రావణమాసంలో మల్లికార్జునుడికి ప్రత్యేక పూజలు**

**- పొలాల అమావాస్య వరకు అఖండ దీపం వెలుగుతూనే ఉంటుంది**

**- ఆలయ ప్రధాన అర్చకులు కుడుకల శివకుమార్**

**మల్లాపూర్ జూలై 27, ప్రజాజ్యోతి:**మండలంలోని రత్నాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రావణమాస వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏట శ్రావణమాసంలో మొదటి రోజున అఖండ దీపాన్ని వెలిగించడం అనవాయితిగా వస్తుందని అర్చకులు శివ కుమార్ తెలిపి ఆదివారం అఖండ దీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఐదు వారాలపాటు అఖండ దీపం వెలుగుతూ ఉంటుందని స్వామి వారికీ భక్తులు ప్రత్యేక పూజలు జరిపించి పొలాల అమావాస్య రోజు శ్రావణమాసం ముగుస్తుందని వివరించారు.ఆ గ్రామంలో హిందూ సాంప్రదాయాలని ప్రతి ఒక్కరు పాటిస్తూ ఉంటారు. రత్నాపూర్ గ్రామంలో శ్రావణమాస సమయంలో మొదటి ఆదివారం గోదావరి నదికి వెళ్లి పుణ్యస్నానం ఆచరించి నియమనిష్టలతో శ్రీ మల్లికార్జునుడికి ప్రత్యేక పూజలు జరిపిస్తారు.ఆ గ్రామంలో నెలరోజులు మద్యానికి, మాంసానికి దూరంగా ఉంటూ గ్రామంలో కట్టడిని ఏర్పాటు చేసుకుని మండలానికి ఆదర్శంగా నిలుస్తు న్నారు. ప్రతి ఆదివారం నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, నిర్మల్, అదిలాబాద్ జిల్లాల నుండి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలువకుండా బోనాలు సమర్పించి వెళ్లేంతవరకు ఆలయ కమిటీ సభ్యులు సకల వసతులు ఏర్పాటు చేస్తారు.






## ఏసిపి గజ్జి కృష్ణ ను మరిచిపోని సెంచులు




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 27:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల చెంచు కులస్తులకు పెద్దపల్లి ఏసీ పి గా విధులు నిర్వహిస్తున్న గజ్జి కృష్ణ గతంలో ఎస్సైగా పనిచేశారు ఆ రోజుల్లో వీరి దీనాగాథ చూసి చలించి ఇండ్లు కట్టించారు ఇటీవల ఆయన తండ్రి గజ్జి ఐలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న వాళ్లు జైపూర్ మండలం రసూల్ పల్లె వారి స్వగ్రామానికి వెళ్లి ఆదివారం పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ యు కుమార్ సెంచు కులస్తులు ఉన్నారు.

# శ్రావణమాసంలో మహాశివుడికి ఘనంగా పూజలు





**మల్లాపూర్ జూలై 27, ప్రజాజ్యోతి:** పచ్చటి చెట్లు, ప్రకృతి ఆహ్లాదకరమైన వాతావరణంలో చూడచక్కటి సోమేశ్వరుడి కొండపైన కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారం చేస్తూ శివలింగ రూపాదారుడు ఆ మహాశివుడు మల్లాపూర్ మండల కేంద్రంలో కొలువుదీరాడు. భక్తుల ఇలవేల్పుగా మారిన ఆ మహాశివుడికి కొండపైన ఏటా శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు జరిపించి సోమేశ్వరుడి కృపకు పాత్రులు అవుతారు. ప్రతి సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సముద్ర మట్టానికి 800 మీటర్ల ఎత్తులో ఉన్న కొండ పైన సోమేశ్వరుడు శివలింగం రూపంలో కొలు పుదీరాడు. ఈ ఆలయం కాకతీయుల కాలంలో నిర్మించినాట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. 1200 ఏళ్ల చరిత్ర ఉన్న సోమేశ్వరుడి ఆలయానికి భక్తులు ఏటా వేల సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపిస్తారు సుప్రసిద్ధ ఆలయమైన సోమేశ్వరుడి ఆలయానికి నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, నిర్మల్ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.**- భక్తులకి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేసాం - ఆలయ కమిటీ చైర్మన్ సంఘ చిన్న గంగారాజన్న:** సోమేశ్వరుడి ఆలయానికి వచ్చిన భక్తులకి ఆటంకం కలగకుండా సకల వసతులు ఏర్పాటు చేశాం. కొండపైన స్వామివారికి అతి ప్రీతిపాత్రమైన వరద పాయసం కోశ భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం. కొండ కింద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఆగస్టు 15 వరకు పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే ఉద్యమిస్తాం

**ఎపిఆర్టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్**



**జగిత్యాల టౌన్,జూలై 27,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం దాదాపు 9000 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ రెండు నెలలు గడుస్తున్న కేవలం 150 కోట్లు చెల్లించిందని ఆగస్టు 15 వరకు మిగతా పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఉద్యమిస్తామని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అన్నారు.ఆదివారం రోజు బండారి గార్డెన్స్ జగిత్యాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతె ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కర్ణబత్తుల శశికళ వేణుగోపాల్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని అదే విధంగా హెల్త్ స్కీమును అమలు చేయాలని వారు అన్నారు కౌన్సిలింగ్ విధానం తీసుకొచ్చిన ఘనత పి ఆర్ టి యు దే అని అన్నారు.జీవో నెంబర్ 40 ద్వారా ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారులకు అధికారాలు ఇప్పిచ్చిన చరిత్ర పి ఆర్ టి యు దే అని వారన్నారు.ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా హాజరైన వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు పెంపు అప్రెంటిషిప్ విధానాన్ని రద్దు చేసిన ఘనత పి ఆర్ టి యు దే ఆని వారన్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథి జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగంలో ఉన్నప్పుడే ఉత్తమ సేవలు చేస్తేనే గుర్తింపు వస్తుందని వారన్నారు ఈ సందర్భంగా వారు శశికళ సేవలను కొనియాడరు.అనంతరం శశికళ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి మండల విద్యాధికారి చంద్రకళ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుజాత పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదప వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలు జమున మాజీ సర్పంచ్ స్వప్న మాజీ ఎంపిటీసీ శేఖర్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బేగంపేట అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు చొరవ

**- దాసరి శివ**




**రామగిరి, జులై 27 (ప్రజాజ్యోతి) :** బేగంపేట గ్రామం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతోందని కాంగ్రెస్ నేత దాసరి శివ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మరియు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి శివ మాట్లాడుతూ గ్రామంలో ఐకెపి విస్తరణ పనులు, ఆలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికి ప్రహరీ గోడలు, గేట్ల బిగింపు, చేతి బోరు పంపులు, మురుగు కాలువల తవ్వకాలు, సీసీ రోడ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యం కారణంగా ఎదురైన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## జగిత్యాల అభివృద్ధికి సహకరించండి అడ్డుపడకండి

### ౼జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**జగిత్యాల టౌన్, జూలై 27,(ప్రజాజ్యోతి):**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరోక్షంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి వీలైతే సహకరించండి, కానీ అభివృద్ధికి అడ్డుపడకండి అంటూ ఓ వీడియో రిలీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ నూకపల్లి అడ్వాన్స్ హౌసింగ్ కాలనీ 18 ఏళ్ల క్రితం మొదలైందని, అప్పుడున్న నాయకులు దాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత తాను పూర్తిస్థాయి రాజకీయాల్లో లేకపోయినా అప్పటి సీఎం, ఎంపీ చొరవతో నియోజక వర్గానికి 4వేల పైగా డబుల్ ఇండ్లను మంజూరు చేయించినట్లు ఆయన గుర్తు చేశారు. 2018లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనా విపత్తుతోనే గడిచిపోయిందని అయినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయించినట్లు ఆయన తెలిపారు. తర్వాత ప్రభుత్వం మారడంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్కార్ తో కలిసి పని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.గతంలో పట్టణములో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కష్టపడి తీసుకువచ్చిన అనుమతులను, కొందరు నాయకులు కావాలనే రద్దు చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



### సామాజిక అంశాలపై విద్యార్థులు

## అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ నేరానికి గురయితే 1930 కి సంప్రదించండి

**- ఏపీకే ఫైల్ మోసం ఓపెన్ చేయకండి**

**- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**



**జగిత్యాల టౌన్, జూలై 27,ప్రజాజ్యోతి:**విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించిన "పోలీస్ పాఠశాల కార్యక్రమం" ను 2025 జులై 26 న శనివారం ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆద్వర్యంలో గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ మేరకు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు,సైబర్ నేరాల నివారణ,గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అనే ఉద్దేశంతో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆలోచన మేరకు పోలీస్ పాఠశాల అనే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించామని అన్నారు.అందులో బాగంగా జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత%శీ% డిజిటల్ అరెస్ట్,జాబ్ ఫ్రాడ్,సైబర్ స్లేవరీ,సైబర్ స్టాల్కింగ్, ఏపికే ఫైల్ లను ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.విద్యార్థులు తమ దృష్టి కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి ట్రాఫిక్ సిబ్బంది సంతోష్,లక్ష్మీనారాయణ,లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# అఖండ జ్ఞాన దీప్తి డా. ఏపీజే అబ్దుల్ కలాం జీవిత స్ఫూర్తి!

౼ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్
అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం
ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం
సీనియర్ విద్యావేత్త, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత



**జగిత్యాల, జులై27,ప్రజా జ్యోతిః**
జులై 27 ఆదివారంరోజున మనం దేశానికి అజరామర సేవలు అందించిన భారత రత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతినిస్మరించుకుంటున్నాం. వారు ఈ భూమిపై శరీరత్యాగం చేసినా, వారి ఆలోచనలు, విలువలు, స్ఫూర్తిదాయక జీవిత గాథ మన దేశ యువతలో అజరామరంగా నిలిచిపోతున్నాయి.
డా.కలాంవిజ్ఞానాన్ని ఆయుధంగా, సమర్పణను ఆయుధశక్తిగా, మన దేశ యువతను ఆధునిక భారత నిర్మాణానికి మార్గదర్శకంగా మలిచారు. వారి జీవితం ఒక తపోనిష్ఠా మార్గం, నిస్వార్థ సేవా దీక్ష, అసాధ్యాన్ని సాధ్యం చేసిన ఓ భారతీయ కల్పతరువు.వారి జీవితం %–% గ్రామీణ నేపథ్యానికి మహా విజ్ఞాన యాత్రడా. కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరం గ్రామంలో ఓ సాధారణ ముస్లిం కుటుంబంలో జన్మించారు. వారి తండ్రి జైనులాబ్దీన్ మత్స్యకారుల నౌకలకు మార్గదర్శకుడిగా పనిచేసేవారు. చిన్నప్పటి నుంచే కలాం విద్యపై అమోఘమైన ఆసక్తి కనబరిచారు. పేపర్లు పంపిణీ చేస్తూ కుటుంబానికి తోడ్పాటు అందిస్తూ, చదువు మీద అవిచల నమ్మకంతో ముందుకు సాగారు. ఇదే ఆయనలో భవిష్యత్తు శాస్త్రవేత్త, విజ్ఞాని రూపుదిద్దుకున్న క్షణం.వారు ట్రిచీలోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రంలో డిగ్రీ పూర్తిచేశారు. అనంతరం చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదివారు. ఆయన విద్యా జీవితం కష్టాలు, సంక్షోభాల మధ్య గడిచినా, లక్ష్యం పట్ల వారి నిబద్ధత వారిని భారత శాస్త్రీయ రంగంలో చిరస్థాయిగా నిలిపింది.
పోఖ్రాన్ ప్రయోగం %–% కలాం అసమాన నాయకత్వంభారతదేశ అణుశక్తి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన ఘట్టం పోఖ్రాన్ అణు పరీక్ష. 1998లో జరిగిన ఈ పరీక్షలో ముఖ్యపాత్ర పోషించిన వారు డా. కలాం. ఈ విజయంతో భారతదేశం ప్రపంచ అణుశక్తి సమాజంలో ఒక స్థానం సంపాదించుకుంది. ఆయన సాంకేతిక సామర్థ్యం, వ్యూహాత్మక ఆలోచన, జాతిపట్ల అంకితభావం ఈ ఘనత సాధనలో కీలకమయ్యాయి.ఇంటి తలుపు నుంచి రాష్ట్రపతి భవన్ వరకు%ఔ%డా. కలాం శాస్త్రవేత్తగా మాత్రమే కాక, దేశ నిర్మాణంలో రాజకీయరంగానికీ చక్కటి సేవలందించారు. 2002లో భారతదేశ 11వ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో ఆయనకి ఉన్న ఆదరణతో, ఆయన్ని "పీపుల్స్ ప్రెసిడెంట్"గా పిలిచేవారు. రాష్ట్రపతిగా ఉన్న కాలంలో ఆయన విద్య, విలువలపై పెద్ద ఎత్తున పని చేశారు.యువతకు జీవములు నింపిన మార్గదర్శి"మీ కలలు నిజం కావాలంటే ముందు మీరు కలలు కనాలి."“గొప్ప కలలు కనేవారి గొప్ప కలలు ఎప్పటికీ మించిపోతాయి."ఈ మాటలు ఆయన జీవిత సారాంశమే. కలలు కన్నా ధైర్యం, వాటిని నెరవేర్చే నిబద్ధత, విజ్ఞానం కోసం నిరంతర ప్రయాణమే కలాం జీవితం.విద్యార్థులకు ఆయన ఇచ్చిన ఉపదేశం %–% “నువ్వు ఓ గొప్ప వ్యక్తి కావాలి అంటే మూడు విషయాలు పాటించాలి. ఒకటి %–% తల్లిదండ్రులు చెప్పేది వినాలి. రెండవది %–% ఉపాధ్యాయులు చెప్పేది విశ్వసించాలి. మూడవది %–% దేశాన్ని ప్రేమించాలి."వారి వర్ధంతి %–% మనం ఆత్మపరిశీలించాల్సిన రోజు2015 జులై 27న, షిల్లాంగ్‌లోని ఐఐఎమ్‌లో ప్రసంగిస్తూ అకస్మాత్తుగా కుప్పకూలి, తన మాతృభూమికే చివరి శ్వాస అర్పించిన కలాం మరణాన్ని కూడా ఓ జీవన పాఠంగా మార్చారు. పని చేస్తూనే ప్రాణత్యాగం చేసిన ఆయన జీవితం యువతకు ఒక మేలుకొలుపు ఘడియగా నిలుస్తోంది.ప్రవచనం కాక, అనుసరణ కావాలిఈ రోజు ఆయన వర్ధంతిని పురస్కరించుకుని, మేం ఆయనను కేవలం స్మరించుకునే కాదు %–% ఆయన ఆచరణలను అనుసరించాలి. కలలకే కాదు, కళలకు మార్గం చూపిన ఓ మహోన్నత వ్యక్తిగా ఆయనను గుండెల్లో నిలుపుకోవాలి. నేటి యువత %–% మితిమీరిన ఆన్‌లైన్ వినోదం, డిప్రెషన్, నిరాసక్తత, ఆకర్షణీయతల బాటలో పోతున్న తరుణంలో %–% కలాం గారి జీవితం ఒక శాశ్వత కాంతి స్వరూపంగా మారాలి.నిజమైన నివాళి ఏమిటి?మన బాలుర బహుళతా భవిష్యత్తు కోసం విద్యను ప్రధాన ఆయుధంగా మలచాలి. విద్యకు విలువను పంచాలి. కలాం గారు అన్నట్టు %–% మనకు కావలసింది తలలు వంగించేవారు కాదు, తలలు నిలిపి, దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకులు.అంతిమంగా%ఔ%డా. ఏపీజే అబ్దుల్ కలాం వారి జీవితం అనేది పుస్తకాల కథ కాదు %–% ప్రతి యువ భారతీయుడు తన లోటుపాట్లను సవాలుగా తీసుకుని, కష్టాన్ని సాధనంగా మలచే ఒక మానవత్వ ప్రస్థానం. ఆయనను గుర్తుచేసుకోవడమే కాదు, ఆయనలా జీవించాలన్న తపన %–% అదే నిజమైన నివాళి.భారత మాతకు సేవ చేయాలంటే, కలాం లా త్యాగాన్ని, విజ్ఞానాన్ని, వినయాన్ని అనుసరించాలి.అదే ఆయన వర్ధంతికి మనము అందించే మహా ప్రణామం!

# సూర్య దేవాలయం లో ఘనంగా పల్లకి సేవ





**జగిత్యాల టౌన్, జులై 27, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో 2025 జులై 27 ఆదివారం రోజున శ్రావణ మాసం, శుక్ల పక్షం, తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ను భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు సూర్య భగవానుని విశిష్టతను వివరిస్తూఆదివారం %–% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధిలభిస్తాయనివిశ్వాసంఉంది.తదియపర్వదినంపురస్కరించుక ొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు.యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రమేష్, రాజేష్,అర్చకులు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.